క్లుప్తంగా

రాజకీయ నాయకుల జోక్యం తగదు

కరకగూడెం: అధికారుల కార్యక్రమాల్లో రాజకీయ నాయకుల అనవసర జోక్యం తగదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య హితవు పలికారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల మండల కేంద్రంలోని డ్రెయినేజీ పూడికతీత పనుల్లో అధికారుల మాదిరిగా అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు వ్యవహరించడాన్ని విమర్శించారు. అతను అలా వ్యవహరించడంతో గొడవలు జరిగాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోగు వెంకటేశ్వర్లు, కొమరం రాంబాబు, మాజీ సర్పంచ్‌లు ఊకే రామానాథం, నర్సింహారావు, కొమరం విశ్వనాథం, గుడ్ల రంజిత్, కటకం లెలిన్, రావుల కనకయ్య, ఊకే నరేష్, చిట్టిమల్ల ప్రవీణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యాగణపతికి పూజ

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీ నగరం గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో తొమ్మిదవ రోజు ఆదివారం గణపతి నవరాత్రుల సందర్భంగా స్వామివారు విద్యా గణపతి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాల్‌చార్యులు ఉదయం 9:30 గంటలకు విద్యార్థులచే గరిక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

కరకగూడెం: మండల కేంద్రానికి చెందిన గొగ్గల శారద అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మృతురాలి స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, నాయకులు పోగు వెంకటేశ్వర్లు, బైరెట్టి చిరంజీవి, మాజీ సర్పంచులు ఊకే రామానాథం, పాయం నర్సింహారావు, యువజన నాయకులు గుడ్ల రంజిత్, కటకం లెలిన్, ఊకే నరేష్, చిట్టిమల్ల ప్రవీణ్, గొగ్గల సతీష్, గొగ్గల వేణు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

మణుగూరుటౌన్: ఇటీవల వరద ముంపునకు గురైన మణుగూరులోని మేదరబస్తీ వాసులకు చిన్న జీయర్ స్వామి సూచనల మేరకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో 250 మందికి నిత్యావసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాఘవరెడ్డి సలహా మేరకు ముంపుకు గురైన ప్రధాన ఏరియాల్లో వారు ఆకస్మికంగా పర్యటించి బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లకు జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూధన్ రెడ్డి, జిల్లా కోశాధికారి పి.సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా, తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. అరకొర వేతనాలను పెండింగ్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు గోగినపల్లి ప్రభాకర్, వర్కర్లు రహమత్, నాగమణి, వెంకటేశ్వరరావు, స్వాతి, సుజాత, లక్ష్మి, అనూష, వెంకటకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

19న ఐద్వా జిల్లా మహాసభ

చంద్రుగొండ: ఈ నెల 19న నిర్వహించతలపెట్టిన మహిళాసంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సందకూరి లక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా రిజర్వేషన్లు, వడ్డీ లేని రుణాలు, మహిళలపై జరుగుతున్న దాడులపై చర్చించి కార్యచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎస్‌కె.జైతూన్‌బేగం, కాక సీత, భద్రమ్మ, విజయ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఏచూరి సంతాప సభ

అశ్వారావుపేటరూరల్: అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. అశ్వారావుపేటలోని హమాలీ అడ్డా వద్ద సభను నిర్వహించి, ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. ఏచూరి మృతి సీపీఎం పార్టీ, దేశానికి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఏసు, నాగేంద్ర, రాంబాబు, ఖాసీం, రమేష్ పాల్గొన్నారు.

మీ ఫోను దొరుకుతుంది!

- మొబైళ్లు పోగొట్టుకుంటున్న ప్రజలు
- ఇప్పటికే 65 కేసులు నమోదు..
- అవగాహనతో రికవరీ సాధ్యమంటున్న పోలీసులు



సీఈఐఆర్ వెబ్‌సైట్ ఇంటర్‌ఫేస్..

దుమ్ముగూడెం: వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇష్టంతో కొనుక్కున్న మొబైల్ ఫోన్ ఎవరన్నా దొంగిలించిన లేక ఎక్కడన్నా పడిపోయిన ఆ బాధ చెప్పలేనిది. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌లో ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం మొత్తం అందులోనే భద్రపరుస్తున్నారు. మొబైల్ పోయిందంటే వాళ్ల పరిస్థితి దిక్కుతోచని విధంగా మారుతుంది.ఏవరైనా తమ చరవాణిని పోగొట్టుకున్నా, చోరీ అయినా ఇంతకు ముందు దానిపై ఆశలు వదులుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం తమ చరవాణి పోగొట్టుకున్నా, చోరీ అయినా మీ సేవా కేంద్రం ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. వారు ఆ చరవాణి ఎక్కడుందో కనిపెట్టి రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారు. పోలీసుశాఖ గతేడాది ఏప్రిల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా ఇది సాధ్యమవుతోంది.

రికవరీ ఇలా చేయొచ్చు..

ఎవరైనా చరవాణి పోగొట్టుకున్నా, చోరీ అయినా పోలీసులకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. చరవాణికి సంబంధించిన ఈఎంఐ నెంబరు, కంపెనీ పేరు, మోడల్, ఫోన్ కొనుగోలు చేసిన బిల్లు తదితరాలను అందించాలి. వారు కేసు నమోదు చేస్తారు. అనంతరం www.ceir.gov.in వెబ్ సైట్లోకి వెళ్లి అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్/స్టోలెన్ మొబైల్ అనే లింక్పై క్లిక్ చేసి వివరాలను నమోదు చేస్తారు. వివరాలను అందులో ఎంటర్ చేశాక ఓటీపీ కోసం మరో నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. తరువాత ఒక ఐడీ నెంబరు వచ్చి మొబైల్ దానంతట అదే బ్లాక్ అవుతుంది.తరువాత మన మిచ్చిన ఫోన్ నెంబరుకు మెసేజ్ వస్తుంది.దాని ఆధారంగా పోలీసులు ఈ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ఎక్కడ ఉంది అనేది కునుక్కొని బాధితులకు అందచేస్తున్నారు.

21 ఫోన్‌లు రికవరీ..

దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఫోన్‌లు పోగోట్టుకున్నా వాళ్ళు సుమారు 65 మంది సీఈఐఆర్ ఫోర్టల్ ద్వారా పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా వాటిలో 21 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు పోలీసులు అందచేశారు.చాలా మందికి మొబైల్ ఫోన్ పోవడమే ఏమి చేయాలో తెలియక అవగహన లేక చాలా మంది అలా వదిలేస్తున్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పిర్యాదు చేస్తే పోయిన మొబైల్ కనుగోనవచ్చనే అవగహన ఏజెన్సీ ప్రజలకు లేక పోవడం ఇబ్బందిగా మారింది.దీంతో పాటు చాలా మంది సెకండ్ హ్యాండ్ ఫోన్‌లు కోన్న వాళ్లు అవి పోతే ఫిర్యాదు చేయకుండా ఆ ఫోన్‌కు సంబందించిన వివరాలు వాళ్ళ దగ్గర లేకపోవడంతో ఎటువంటి ఫిర్యాదులు బాధితులు చేయడం లేదు.మోబైల్ ఫోన్‌లు పోగోట్టుకునే ప్రజలకు పోలీసులు తరచు అవగాహన కల్పిస్తే వారు ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు వచ్చే అవకాశాలు ఉంటాయి.

సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చు..



మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వ్యక్తిగతంగా వారే తమ వివరాలను సీఈఐఆర్ ఫోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చు లేదా స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. మొబైల్ ఫోన్ పోవడమే ముందుగా సిమ్ కార్డు బ్లాక్ చేసి మళ్లీ అదే నెంబర్‌పై కొత్త సిమ్ తీసుకోవాలి. ఫోన్‌కు సంబందించిన వివరాలను ఫోర్టల్‌లో క్లుప్తంగా నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రజలందరూ సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

– పొటు గణేష్, ఎస్‌ఐ

'రోటరీ' ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు



స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ అంకిత్ కుమార్

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట ప్రాంతంలో వినాయకుడి విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ఘాట్ వద్ద ఆదివారం ఐటీసీ రోటరీ ఇన్‌భద్రా సారపాక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి టీ, బిస్కెట్ స్టాల్‌ను భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోటరీ ఇన్‌భద్రా ఆధ్వర్యంలో పాకాల దుర్గాప్రసాద్ సహాయార్థం భక్తులకు, అధికారులకు ఉపయోగం పడే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ హెచ్ఆర్ యూనిట్ హెడ్ శ్యాంకిరణ్, రోటరీ ఇన్‌భద్రా సారపాక అధ్యక్షుడు నాయుడు, కార్యదర్శి సాయిరాం, మేనేజర్లు చంగళ్‌రావు, నిరంజన్, షీ టీమ్ జిల్లా ఇన్‌చార్జ్ నాగరాజురెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు మధుసూదన్, వెంకటేష్, ఎస్ఐ పీవీఎస్‌రావు, ఐటీసీ కాంట్రాక్టర్లు మహేష్‌రెడ్డి, ప్రసాద్, సేవ్ భద్రాద్రి ట్రెజరర్ ఎస్‌కె.అజీమ్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గణపతి మాలధారుల ఇరుముడి

అశ్వారావుపేటరూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి మాలధారణ చేసిన భక్తులు ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అశ్వారావుపేటలోని బస్టాండ్ సెంటర్‌లోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఎదుటగా మాలధారులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం గణపతి మాలధారణ చేసిన 44 మంది స్వాములు ఇరుముడిని తలపెట్టుకొని గ్రామ దేవతల ఆలయాలకు పాదయాత్రగా వెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. అలాగే స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నిర్వహించిన పూర్ణాహుతి పూజలు చేసి గణపతి మాల దీక్షను విరమించారు.

రైతాంగ పోరాటాన్ని స్మరించుకుందాం

భద్రాచలంటౌన్: భూస్వామ్య నిరంకుశ దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా 1946 నుంచి 51 వరకు హిందూ, ముస్లింలతో పాటు ఇతర ప్రజలు కలిసికట్టుగా చైతన్యయుతంగా సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని సెప్టెంబర్ 17న స్మరించుకుందామని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సెప్టెంబర్ 17న మాస్‌లైన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట చారిత్రాత్మకతను బీజేపీ, సంఘ్ పరివారం వంటి వారు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా వక్రీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల17 కొత్తగూడెంలో హృద్యుగర్ హాల్‌లో సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెచ్చల కల్పన, డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి, కుమారి ఫిరోజ్, కోటక్క షకీరా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

18 నుంచి క్రీడా పోటీలు

దమ్మపేట: మండల విద్యాశాఖ, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు అంతర పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ కీసర లక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలు మండలంలోని పార్కలగండి ఆశ్రమపాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు క్రీడలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన బండారు రవీందర్‌రెడ్డి దంపతులు ఆదివారం రూ.25,116 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే..

మణుగూరుటౌన్: అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే వేడుకలను ఆదివారవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ భద్రయ్య మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజును ఇంజనీర్స్ డేగా నిర్వహించుకోవడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు అయిన బర్ల రమేశ్‌బాబు, కల్లోజు రామకృష్ణ, ఎజ్జు భాస్కరరావు, డి.రమేశ్, గంధం రాజ్‌కుమార్, ఎడ్ల మధు, గణగంటి కల్యాణ్‌రాంలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కర్నె రవి, సేవా సమితి సభ్యులు మయ్యా శ్రీనివాసరావు, దామల్ల వెంకన్న, వేల్పుల స్వరూప, పెరుమాళ్ల శ్రీకళ, వేల్పుల రవి, బూర్గుల సతీష్, సురేశ్, కృష్ణ, రఘు, పిండిగ వెంకట్, కిరణ్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బాసట



వాగుమల్లారంలో 25 కేజీల చొప్పన బియ్యం పంపిణీ చేస్తున్న దాత



మేము సైతం మిత్రమండలి ఆధ్వర్యంలో సాయం..

మణుగూరుటౌన్: ఇటీవల వరదలకు నిరాశ్రయులైన పట్టణ వాసులను ఆదుకునేందుకు మణుగూరు వ్యాపారులు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన దాతలు ముందుకు వస్తున్నారు. తమకు తోచిన సాయం అందిస్తున్నారు. ఇందులో భాగంగా మణుగూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మణుగూరులోని మద్దులగూడెం, సమితిసింగారం, కూనవరం రైల్వే గేట్‌లకు చెందిన 80 కుటుంబాలకు దాదాపు 1.50 లక్షల విలువైన నిత్యావసర సామాన్లు అందించారు. వరద బాధితులకు సాయం అందించాలని మణుగూరు ఆర్యవైశ్య సంఘం విజ్ఞప్తి మేరకు ఆర్యవైశ్య హైదరాబాద్ జిల్లా మహాసభ ఆధ్వర్యంలో రూ.6లక్షల విలువైన నిత్యావసరాలు పంపిణీ చేశారు. 'మేము సైతం చారిటబుల్ ట్రస్ట్' నుంచి రూ.15 రోజులకు సరిపడా సరుకులు, రూ.2వేలు ఒక్కో కుటుంబానికి అందజేస్తున్నారు. ఇప్పటికే 120 కుటుంబాలకు పూర్తికాగా, ముంపుకు గురైన 1800 కుటుంబాలకు ఇచ్చే విధంగా ప్రణాళిక రూపకల్పన చేశారు. శ్రీసాయి లక్ష్మి శ్రీనివాస ఎంటర్ ప్రైజస్ ఆధ్వర్యంలో దేవతా శ్రీనివాస్, శశాంక్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అశోక్‌నగర్‌కు చెందిన సూపర్‌మార్కెట్ వ్యాపారి దోసపాటి ధర్మారావు 60 కుటుంబాలకు రూ.50వేల విలువైన కిరాణా సామన్లు అందజేశారు. అదేవిధంగా చిన్నజీయర్ స్వామి సూచనల మేరకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో మేదరబస్తీకి 250 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. వరదలకు సర్వం కోల్పోయి రోడ్డున నిలబడడంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిమజ్జనం.. నిబంధనలు

ఫ్లెక్సీలతో పోలీసుల అవగాహన



బ్రిడ్జి సెంటర్‌లో పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలో గోదావరి నిమజ్జనం కోసం వచ్చే భక్తుల కోసం పోలీసులు పట్టణ వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎక్కడ నిమజ్జనం చేయాలి, నిమజ్జనానికి దారి ఏది, నిబంధనలు ఏంటి.. తదితర అంశాలు ఆ ఫ్లెక్సీలలో పొందుపరిచారు. ప్రధానంగా బ్రిడ్జి సెంటర్‌లోని జాయింట్ చెక్‌పోస్టు వద్ద ఒక మ్యాప్ రూపంలో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘాట్ వద్దకు చేరకునే విధంగా పట్టణ వ్యాప్తంగా చిన్న చిన్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలు అధికారులు తెలిపిన నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి గోదవరి నదిలో వెళ్లరాదని, అలా వ్యవహరించి ప్రాణల మీదకు తెచ్చుకోవద్దంటూ ఇప్పటికే పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ.. పలు ప్రకటనలు విడుదల చేశారు.

ఏజెన్సీ గ్రామాలకు బస్సులు నడపాలి



మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెచ్చెల కల్పన

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గంలోని ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెచ్చెల కల్పన కోరారు. ఆదివారం స్థానిక ఎన్డీ పార్టీ కార్యాలయంలో పాల్వంచ డివిజన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలైన అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల, కొత్త కావడిగుండ్ల, చెన్నాపురం వరకు సత్తుపల్లి డిపో బస్సు సర్వీసు పెట్టాలని అన్నారు. అలాగే ములకలపల్లి మండలం ముత్యాలంపాడు, కొత్త జిన్నెలగూడెం, రాసన్నగూడెం, మొట్టుగూడెం, పాత జిన్నెలగూడెం, మూకమామిడి గ్రామాలకు కొత్తగూడెం డిపో బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో గోగినపల్లి గంగ, కొండ్రు లక్ష్మి, కంగాల భూలక్ష్మి పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి కృషి

భద్రాచలంటౌన్: పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘాన్ని పాత్రికేయులంతా సమష్టిగా కృషి చేసి బలోపేతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 26, 27 తేదీలలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు భద్రాచలం పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు అందరూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగపరచుకొని వృత్తి శిక్షణ నైపుణ్యాన్ని పొందాలని కోరారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని మధురలో(బృందావనం) ఐఎఫ్‌డబ్ల్యూజే నేతృత్వంలో జరిగే జాతీయ మహాసభలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిలర్ మెంబర్ చిర్రా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు, కోశాధికారి దొడ్డి హరినాగవర్మ, ఉపాధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెలమ రాజేందర్, రాధాకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

మణుగూరురూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న తమ స్నేహితుడికి బాల్యమిత్రులు సహాయం అందించి అండగా నిలిచారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని రామానుజవరం గ్రామానికి చెందిన పల్లపు శ్రీను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేద కుటుంబం కావడంతో వైద్యఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీనుతో ఏడవ తరగతి చదువుకున్న బాల్యమిత్రులంతా కలిసి స్నేహితుడిని పరామర్శించి మేమున్నామని భరోసా ఇవ్వడమే కాకుండా రూ.30వేల నగదు, 25కేజీల బియ్యాన్ని సహాయంగా అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కి నర్సింహారావు, జంపన సీతారామరాజు, రావుల చంద్రం, గుండగాని లక్ష్మీనర్సయ్య, తోటకూర శంకర్, సిరికొండ వెంకట్రావు, బాలినిని భద్రయ్య, దొంతసరపు వీరన్న, పాయం రామకృష్ణ, దాచేపల్లి రవీందర్, గుండగాని ముత్తయ్య, జక్కుల రామలింగయ్య, ఎస్‌కె.యూసఫ్‌పాషా, లలిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి పోలీసుల పూజలు



మణుగూరురూరల్: గణనాథుడిని దర్శించుకుంటున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరురూరల్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని కూరగాయల మర్చంట్స్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీశాఖాంబడి గణపతి విజయ విఘ్నేశ్వరస్వామికి మణుగూరు డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడ ప్రసాద్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై ప్రసాద్‌లను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని డీఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎం.సాగర్, కేకేఆర్, వైడీపీ, జీఎస్ఆర్, ఆర్ఆర్, ఎం.సతీష్, భక్తులు పాల్గొన్నారు. అలాగే అశోక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీబాల గణేషుడిని సీఐ, ఎస్సైలు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించి సత్కరించారు.

మండపాల వద్ద అన్నదానం

బూర్గంపాడు: గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని గణేష్ మండపాలలో ఆదివారం అన్నప్రసాదాల వితరణ ఘనంగా జరిగింది. గణేష్ మండపాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.బూర్గంపాడు, నాగినేనిప్రోలు, సారపాక, మోరంపల్లిబంజర, లక్ష్మీపురం గ్రామాలలో భారీగా అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. అయా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల వ్యాప్తంగా గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో బుడుగు బజార్‌లో, మల్లెలమడుగులో అంబేడ్కర్ యూత్ యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో సీఐ అశోక్‌రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని ఆదివారం గణేష్ మండపాల్లో గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు వినాయకుడికి పూజలు చేసి, నైవేధాలు సమర్పించారు. మండల కేంద్రంలో మదర్‌థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో రాజాపురం, భాస్కరాపురం గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు భక్తలకు అన్నదానం జరిపించారు.



ములకలపల్లి: రైస్‌మిల్లు సెంటర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి

ములకలపల్లి: మండలవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక కమిటీల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజాధికాలు నిర్వహిస్తున్నారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేసి, పలురకాలు నేవేథ్యాలు సమర్పిస్తున్నారు. అన్నదానం చేస్తున్నారు. మండలకేంద్రలోని రైస్‌మిల్లు సెంటర్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మండలపాల వద్ద అన్నప్రసాదం పంపిణీ చేశారు. భారీగా భక్తులు హాజరుకాగా, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి అన్నదానంను ప్రారంభించారు. గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, పుష్పాల చందర్‌రావు, బండి కొమరయ్య, బిక్కుమళ్ల సుధాకర్, బేతాళ వెంకన్నబాబు, బిక్కుమళ్ల వేణు, మడకం చిరుమప్ప, నకిరకంటి కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలంలోని వెంకటియాతండాలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం సన్నిధిలో ఆదివారం అన్నదానం చేశారు. తొలుత వినాయకుడి ఎదుట పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, గ్రామస్తులు రాములు, గుగులోతు కిషన్, తేజావత్ వినోద్, నవీన్, అఖిల్ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారంవారిగూడెం, అశ్వారావుపేటలోగల గణనాథుల మండపాల వద్ద ఆదివారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, నైవేథ్యాలు సమర్పించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. అదే విధంగా స్వామి వారి విగ్రహాలను ఘనంగా ఊరేగించి, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

కరకగూడెం: మండలంలో పలు గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అందుకొని ఆదివారం నిమజ్జనానికి కమిటీ సభ్యులు తరలించారు. అంతకముందు విగ్నేశ్వర యూత్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముంజాల సురేష్-రవళి దంపతుల దాతల సాయంతో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కారించారు. భక్తజన కోలాహలం మధ్య శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. ఆ తరువాత స్థానిక చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేశారు.